manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 207 | శుక్రవారం | 24.01.2025



## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- మన చౌరాస్తా క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖులు







**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** మీడియా, పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఆయన 'మన చౌరాస్తా' దినపత్రిక క్యాలెండర్‌ను తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో వాస్తవాలను వెలికి తీసి వార్త రూపంలో ప్రజలకు చేరవేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో పల్లవి, మన చౌరాస్తా ఎడిటర్ ఉప్పలంచి నరేందర్, సీనియర్ జర్నలిస్టులు కొత్తపల్లి కిరణ్, ఓరుగంటి సంతోష్ కుమార్, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో కూడా పలువురు అధికారులు, నాయకులు, ప్రముఖులు మన చౌరాస్తా క్యాలెండర్‌ను అవిష్కరించారు. తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ ఎన్.ప్రకాష్ రావు, పోలీస్ స్టేషన్‌లో నర్మెట్ట సీఐ అబ్బయ్య, ఎస్సై ఎండీ హమీద్‌తో పాటు కాంగ్రెస్ నేత జంగిటి విద్యానాథ్, బచ్చన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మహాత్మాచారి, తెలంగామ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి గుర్రపు బాలరాజు, కాంగ్రెస్ నాయకులు చెరుకూరి శ్రీనివాస్, బల్లేపు యాదగిరి, కంటెం కరుణాకర్, దాచిపల్లి రాజయ్య, అవధూత శ్రీనివాస్, పోచంపల్లి రజిత శ్రీనివాస్, లోకేష్, ఉట్కూరి సత్యనారాయణ, సకినాల రాజు, జిల్లా ఈశ్వర్ తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో
# పేదలకే మొదటి ప్రాధాన్యం

- **జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్‌యాదవ్**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాల్లో నిరుపేదలకే మొదటి ప్రాధాన్యం అని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. గురువారం వారం జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్, జనగామ పట్టణంలోని 15,17,18,19,20, 21వ వార్డుల్లో నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పనిచేస్తుందని, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణు మాధవ్, దాసరి శేఖర్, మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, బైరాగోని చంద్రం, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, వివిధ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల జనార్ధన్, దొర్నల వెంకన్న, బల్దే శ్రీశీలం, మచ్చ ప్రవీణ్, మల్లా రెడ్డి, గిరి, పర్వతాలు, ఎండీ కమలుద్దిన్, దొంగ అంజి రెడ్డి, ఉదయ్, ప్రభాకర్, అజర్, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు గంధమల కమలాకర్, ప్రకాష్‌యాదవ్, ప్రవీణ్, రఘు, విష్ణు, రమేష్, రాజు, రాజేష్, శ్రీను, సాయి, క్రాంతి పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్**



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీం కోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన 'వేయి గొంతులు.. లక్ష డప్పుల దండోరా' సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మాదిగ ఉపకులాల డప్పులతో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మద్దతుగా చేపట్టే ఈ మహా ప్రదర్శన విజయవంతం కోసం గురువారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి బేడా బుడగ జంగల వేషాదరణతో డప్పు దరువులతో ర్యాలీ ని నిర్వహించారు. కార్యక్రమంలో దండోరా కళ మండలి జిల్లా అధ్యక్షుడు గజావెల్లి ప్రతాప్ చిందు, రాష్ట్ర నాయకులు గట్టగళ్ల సంజీవమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ, బచ్చన్నపేట మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, బేడ బుడగ జంగం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్, దండోరా కళ మండలి గౌరవ అధ్యక్షులు నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, రాష్ట్ర నాయకులు చుంచు రాజు మాదిగ, అల్వాల నర్సింగ రావు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ పాల్గొన్నారు.

## 40వ సారి రక్తదానం చేసిన కానిస్టేబుల్ పోచయ్య



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ పౌజు వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా గురువారం కట్కూర్ గ్రామానికి చెందిన శాడ పోచయ్య ఏఆర్ కానిస్టేబుల్ 40వ సారి, అతడి తమ్మడి శ్రీకాంత్ రెండవ సారి జనగామ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో రక్తదానం చేశారు.



## రాఘవాపురం వాసికి డాక్టరేట్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అకాడమీ ఆఫ్ సైంటిఫిక్, ఇన్నోవేటివ్ రీసెర్చ్ సెంటర్ యాజమాన్యం జనగామ జిల్లా పాలకుర్తి మండలం రాఘవపురానికి చెందిన మాసం రాజేష్‌కు గురువారం డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రస్తుతం హైదరాబాదులోని ఐఐసీటీలో కెమికల్ సైన్స్ లో పీహెచ్‌డీ విద్యాభ్యాసం చదువుతున్న ఆయన.. బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధించిన వ్యాధి నివారణపై పీహెచ్‌డీలో ప్రత్యేక పరిశోధనలు పూర్తి చేశారు. ఆయా రిపోర్టును యూనివర్సిటీకి అందజేయగా ఆచార్యులు పరిశీలించి ఆమోదం తెలిపారు. కొత్త రకం సూచనలు చేశారని ప్రశంసించారు. క్యాన్సర్ నివారణకు అవి ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ నాసం రాజేష్ తెలిపారు. పీహెచ్‌డీ పరిశోధనలపై పట్టా అందుకున్న రాజేష్‌ను గ్రామస్తులు అభినందించారు.



## ఎల్‌వోసీ అందజేసిన కొమ్మూరి

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన బోయిని బాలవ్వకు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రూ.4 లక్షల ఎల్‌లోసీ అందజేశారు. కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, బోయిని నరేష్, తొల్ల రాజేశ్వరి, సుర సంపత్, బుమని బాలరాజు, చిపురి భిక్షపతి పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ఒరిగిందేమి లేదు



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని సర్పంచుల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. గురువారం కొడవటూరులో రైతు వేదికలో గ్రామ కార్యదర్శి, తహసీల్దార్, ఏపీవో, ఏఏఓ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలనలో ప్రభుత్వ పథకాల అమలు తీరునుపై సతీష్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను మరోసారి ప్రచారం చేసుకోవడానికి తప్ప లబ్ధిదారులకు ఈ ప్రజాపాలన సభల ద్వారా ఏ మాత్రం లబ్ధి జరుగడం లేదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో 2018 నుంచి 2023 లోపు ఋణం పొందిన రైతులకే వర్తిస్తుందని నిబంధనలను సడలించి బ్యాంకులో లోను తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఇంకా అనేకమంది రుణమాఫీ అమలు కాక కొడవటూరు గ్రామంలో ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామన్నారు.

Local News

# మేకకు ఒకే ఈతలో ఐదు పిల్లలు



**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో ఓ అరుదైన ఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దేవరాయ లక్ష్మి మేకలను సాదుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆమెకు మేకల రూపంలో వచ్చే ఆదాయమే ప్రధాన దిక్కు. ఈ క్రమంలో తనకున్న ఆడ మేకలలో ఎప్పుడైనా ఒకటి, రెండు, మూడు పిల్లలకు జన్మనివ్వడం సర్వసాధారణం. మనం కూడా పల్లెల్లో తరచుగా చూస్తుంటాం ఇలాంటి సంఘటనలు. కానీ లక్ష్మికి చెందిన ఓ మేక ఏకంగా ఐదు పిల్లలకు జన్మనిచ్చింది. దీంతో ఆమె తో పాటు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఆ నోటా.. ఈ నోటా అందరికీ తెలియడంతో వాటిని చూడడానికి గ్రామస్తులు తండోపతండాలుగా తరలివొస్తున్నారు. దీంతో ఆమె కుటుంబం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అందులో నాలుగు ఆడ మేక పిల్లలు కాగా ఒకటి మగ పిల్లగా గుర్తించారు. జన్యుపరమైన కారణాలతో ఇలా ఐదు మేక పిల్లలు పుట్టడం సాధారణమేనని పశు వైద్యాధికారులు చెబుతున్నారు.



# రసాభాసగా గ్రామసభలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలంలో జరుగుతున్న గ్రామసభలు రసాభాసాగా గందరగోళానికి దారితీస్తున్నాయి. పాలకుర్తి, ముత్తారంలో జాబితాలో తమ పేర్లు లేవని ప్రజలు అధికారులను నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నేతలు అనర్హులను ఎంపిక చేసి జాబితాలో చేర్చారని నినాదాలు చేశారు. పాలకుర్తిలో కాసేపు గందరగోళం నెలకొనగా పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్దారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు మాట్లాడారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, ప్రజలు ఎప్పుడైనా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.





# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన జీసీడీవో

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని విద్యాశాఖ జీసీడీవో గౌసియా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే భోజనాల తయారీ విధానాన్ని వాటి నాణ్యతను వాటి రుచిని చెక్ చేశారు. పదో తరగతి విద్యార్థినులను, ఉపాధ్యాయులను పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యార్థులతో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ గీత పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆటల పోటీలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం ముస్త్యాల మోడల్ పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు ముస్త్యాల బాలకృష్ణయ్య స్మారకార్థంగా రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను ప్రదానం చేస్తామని కుటుంబ సభ్యులు తెలియజేస్తూ గురువారం పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జినుగు బిక్షం, నరేందర్, వేణు, ఉమామహేశ్వరి, చైతన్య, దేవేందర్, పిడి స్వాతి, పీటీ బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రజల పక్షంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని కర్రె నరేష్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చిందా అని, ఒక్క రూపాయి రుణమాఫీ చేశారా? అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కరెంట్ బిల్లులు సున్నా, 500లకు గ్యాస్ ఇస్తున్నాం.. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారన్నారు.

# పథకాలు అర్హులందరికీ అందిస్తాం..

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జిల్లెల్ల దాయకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని గంగాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామసభ నిర్వహించారు. లిస్టులో పేర్లు వచ్చిన వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జిల్లెల్ల దయాకర్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఈ నాలుగు పథకాలను ప్రజలకు ప్రజాప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ సభలో అర్హుల పేర్లు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు, బి చిరంజీవి, ఎడ్ల మదుసూదన్ రెడ్డి, బి.క్రాంతి, బి.ధనుంజయ్య, జి.ప్రభాకర్ రెడ్డి, సదానంద పాల్గొన్నారు.





### ఓటీటీలోకి నయన

# నయా మూవీ

లేడీ సూపర్ స్టార్ నయనతార వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తెలుగు తమిళ్ భాషలతో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. బాలీవుడ్ లో జవాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు నయన్ నటించిన సినిమా నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ చిత్రంలో నటి నయనతార, మీరా జాస్మిన్, నటుడు మాధవన్ మరియు సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషించారు. క్రికెట్ గేమ్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ 2024 జనవరిలో ప్రారంభమైంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయి చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం ఈ సినిమా విడుదలకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. టెస్ట్ మూవీని నెట్‌ఫ్లిక్స్ OTTలో ఏప్రిల్ లేదా మేలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో సిద్ధార్థ్ క్రికెటర్‌గా నటిస్తుండగా, నటుడు మాధవన్ క్రికెట్ టీమ్ కోచ్‌గా నటిస్తున్నారు. ఇందులో నయనతార కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఈ చిత్రానికి సంగీతదర్శకుడు శక్తి శ్రీ గోపాలన్ సంగీతం అందించారు. ఈ చిత్రం కూడా ఏప్రిల్ లేదా మేలో OTTలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తరువాత నయనతార కన్నడలో టాక్సిక్, మలయాళంలో డియర్ స్టూడెంట్, తమిళంలో మన్నంగ్‌కట్టి, రక్కై, మూక్కుట్టి అమ్మన్ 2 వంటి అనేక చిత్రాలకు సంతకం చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో 6 సినిమాలు ఉండటం గమనార్హం. వీటితో పాటు హిందీలోనూ ఓ సినిమా చేస్తుందని సమాచారం.